# కోదండ రామాలయంలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

**నార్పల, మార్చి 27, (చట్టం) న్యూస్ :** నార్పల మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి గారు తన సతీమణితో కలిసి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆలయంలో పండితులు వేద మంత్రాల నడుమ కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయగా, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున






పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, ఆలయ అర్చకులు గవ్వల సుబ్బయ్య గారు, పాములు శ్రీరాములు భాస్కర్ నాయుడు అమర్నాథ్ రెడ్డి గవ్వల ప్రవీణ్ శ్రీరాములు గోపాల్ సాకే ఆంజనేయులు మరియు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను అభినంచిన గ్రామ సర్పంచ్ ;

**బోయిన్ పల్లి మండలం / మార్చి 28 ,( చట్టం బ్యూరో ) :** బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో ఇటీవల విడుదలైన గురుకుల ఎంట్రన్స్ ఫలితాలలో 4వ తరగతి చదువుతున్న కొంకటి ఆరాధ్య బూరుగు రితిక్ ఎంపిక కాగా విషయం తెలుకుకున్న గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ నిమ్మ భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి పిల్లలకు నోట్ బుక్కులు మరియు పెన్నులు ఇచ్చి అభినందించారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను అభినంధించి శుభాకాంక్షలు తెలియజేశారు.నాణ్యమైన విద్య గవర్నమెంట్ పాఠశాలలో మాత్రమే దొరుకుతుందని, మన ఊరు పిల్లలను గవర్నమెంట్ పాఠశాలకే పంపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఎవీ శ్రీమతి గిరిజ మాట్లాడుతూ పిల్లలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించిన సర్పంచ్ గార్కి ధన్యవాదములు తెలియచేస్తూ పిల్లలకు నాణ్యమైన విద్య అందిచడం కోసం తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తిరుపతి, గ్రామ కార్యదర్శి సౌజన్య, అంగన్వాడీ టీచర్ మంజుల, వార్డు మెంబర్లు రాజశేఖర్ రెడ్డి, అనిల్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## నేత్ర పర్వంగా రాములోరి కళ్యాణం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 27 చట్టం ప్రతినిధి :** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆగిరిపల్లి మండలంలోని ఆగిరిపల్లి, కలటూరు, శోభనాపురం, చిన్న ఆగిరిపల్లి, ఈదులగూడెం, నరసింగపాలెం, గోపాలపురం, వట్టిగుడిపాడు తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలవ్యాప్తంగా భక్తి వైభవం: పలు గ్రామాల్లో స్థానిక కుటుంబాలు, సంఘాల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తూ సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అభయ కోదండరామాలయంలో ప్రత్యేక ఆకర్షణ: ఆగిరిపల్లి విజయవాడ రోడ్డులోని శ్రీ అభయ కోదండ రామస్వామి వారి ఆలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదమంత్రాలు, నాదనీరాజనాల నడుమ సీతారాముల తిరుకళ్యాణం అంగరంగ వైభవంగా జరగగా, ఈ కార్యక్రమాన్ని శుభగిరి శ్రీనివాస సత్సంగ వ్యవస్థాపకులు రత్నాకరం వెంకట రామకృష్ణ దీక్షితులు, ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయవాడ శ్రీ దుర్గాఅమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదనీరాజన బృందం, అగ్నిహోత్రం వైష్ణవి బృందం భక్తి గీతాలతో అలరించగా, సుమారు 5,000 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## ఘనంగా పాస్టర్ డేవిడ్ సన్మానం



**నార్పల మార్చి 27, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో ప్రెసిడెంట్. పాస్టర్ సదానందం గారి ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ గారైన పాస్టర్ డేవిడ్ గారికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది పాస్టర్ డేవిడ్ గారిని ఆల్ ఇండియా ఫెడరేషన్ కమిటీ వారు గుర్తించి సింగనమల నియోజకవర్గం లో సెక్రటరీగా నియమించడం ఎన్నిక చేయడం జరిగింది . ఈ సందర్భంగా డేవిడ్ పాస్టర్ గారిని గౌరవించి నార్పల కమిటీ వారు సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కమిటీ వారు సలహాదారులైన ప్రభుదాస్ గారు క్రైస్తవులు పాల్గొనడం జరిగింది

## గడ్డంనాగేపల్లిలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**నార్పల మార్చి 27, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం గడ్డంనాగేపల్లి గ్రామంలోని కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు, యువత, పెద్దలు కలిసి ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాములవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, పండితులు వేద మంత్రాల నడుమ కల్యాణోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కల్యాణాన్ని భక్తి భరితంగా తిలకించారు. ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయగా, అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. గ్రామ ప్రజలు సర్వసమ్మతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీతారాముల కల్యాణోత్సవాన్ని గ్రామస్థులు ఐక్యంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, భక్తి, సంప్రదాయాల ప్రతిబింబంగా నిలిచింది.

## అయితుపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం

### వేడుకలలో బిజెపి నాయకులు సీతారాములను దర్శించుకున్నారు.



**పెగడపల్లి, మార్చి 27(చట్టం) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా బిజెపి నాయకులు ఆ సీతారాములను దర్శించుకోవడం జరిగినాది. అర్చకుల గోవిందా కేదార్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రాంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీలో శ్రీ రాములవారి కళ్యాణం ఘనవిజయం...



**రాంపల్లి,27 మార్చ్ (చట్టం) :** రాంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీ పరిధిలోని దేవాలయం ప్రాంగణంలో ఈ రోజు నిర్వహించిన శ్రీ రాములవారి కళ్యాణం కార్యక్రమం అత్యంత వైభవంగా, శాంతియుతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాంపల్లి 2దీఎఖ దేవాలయం కమిటీ సభ్యులు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 నుండి 1200 మంది భక్తులు హాజరై, భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని వేడుకను ఘనవిజయంగా మార్చారు. కార్యక్రమం మొత్తం భక్తి భావనతో నిండిపోయి, స్థానిక ప్రజల ఐక్యతను ప్రతిబింబించింది. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా పోచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, ఘట్కేసర్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ గారు, చెర్లపల్లి కాంగ్రెస్ పార్టీ బీసీ వెల్ఫేర్ ఆర్టీసీ చైర్మన్ గడ్డం యాదగిరి గారు విచ్చేసి వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన రాంపల్లి 6240 కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత గొప్పగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.



## సీతారాముల కళ్యాణం..కమనీయం



**కొడిమ్యాల, మార్చి 27(చట్టం) :** శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రామస్వామి గుడితో పాటు మండలంలోని గ్రామాల గుడుల్లో సీతారాముల కళ్యాణ వేడుకలు అర్చకుల ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంతవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు కళ్యాణ మండపంలను ఏర్పాటు చేసి గుడులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ వేడుకల్లో అసంఖ్యాక భక్తజనులు పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు.

## నీలోజిపల్లి లో ఘనంగా సీతారాముల కల్యాణం

### పాల్గొన్న నిలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్



**బోయిన్ పల్లి మండలం / మార్చి 27 ,( చట్టం న్యూస్) :** నిలోజీ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం బ్రహ్మాండంగా జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు గ్రామ సర్పంచ్ అను ముల భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తడగొండలో సీతారాముల కళ్యాణం

; ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 27,( చట్టం బ్యూరో) తడగొండ శ్రీ సీతారాముల కళ్యాణం నూతన పాలకవర్గం, వేద పురోహితులు సాయిరాం శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంవత్సరమే నూతనంగా జరుగుతున్న రాములవారి కళ్యాణాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు,తదనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చట్టం సాహితీ లోకం 95814 19999

## డాక్టర్ హేమంత్ గారికి అక్షర సుమాంజలులు




డాక్టర్ హేమంత్ గారు
ఏ మంత్ లో పుట్టా రో

ఎప్పుడు పుట్టా రో
నాకు తెలియదు కానీ

ప్రకృతి నా దేవత అంటారు
ప్రజలే నా దేవుళ్ళుఅంటారు

మంచిని వారు ప్రేమిస్తారు
మానవత్వానికి విలునీస్తారు

వైద్యం నా వృత్తి అంటారు
మానవత్వం నా ప్రవృత్తి
అంటారు డా:హేమంత్ గారు

నిజాయితీకి చోటిస్తారు
వారు నిజాయితీగా ఉంటారు

అందరినీ కలుపుకుపోతారు
అతిగా ఎవరితో మాట్లాడరు

ప్రేమతత్వం వారిలో మెండు
సహృదయత వారిలో నిండు

విధుల నిర్వహణలో
విశ్రమించక పనిచేస్తారు

మానవసేవే మాధవసేవ
అని అంటారు హేమంత్ గారు

కాటూరిమెడికల్హాస్పిటల్ కు
కళాకాంతులు నిచ్చిన వ్యక్తి
డాక్టర్ మన హేమంత్ గారు

డాక్టర్ హేమంత్ గారు ఆయురారోగ్యాలతో
అష్టైశ్వర్యాలతో
నిండునూరేళ్లు జీవించాలని

మనసా కోరుకుంటూ...

మీ శ్రేయోభిలాషి....

.......................................

రచయిత సొపాటి ప్రభాకర్
సాహితి రత్న తెలుగు తేజం
కళారత్ననందిఅవార్డు గ్రహీత




చట్టం సాహితీ లోకం 95814 19999

## ఇంతకీ నీవెవరు?

(వెన్నెల జల్లులు)



ఆధ్యాత్మికవాదులకే అర్థము కాని అపూర్వ సందేహము,

ఆదిశంకరులు అన్వేషించిన అంతుపట్టని మానవ దేహము,

అందరిని తికమక పెట్టెడి ప్రశ్నకు సమాధానము,

అడిగిన 'ఇంతకు నీవెవరు'కు లేదుగా అనుమోదనము,

అది తెలిసిన జనులకు తీరును సంశయము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

చట్టం సాహితీ లోకం 95814 19999

## సీతారాముల కళ్యాణం



సీతారాముల కళ్యాణాన్ని చూచివారికి పుణ్యమట
సీతాచరితం పౌలస్త్యునివధ ధర్మవిజయమంటా

సౌభాగ్య జానకీ అచ్యుతా శ్రీరాము
కా భద్ర శైలాన వైవాహిక క్రతువు
మాభాగ్యం మహాభాగ్యమని తరలండి
ఓ భాగవతులార వీక్షిద్దాం రారండి

సీతమ్మ మాయమ్మ సీతా మతల్లికి
సీతాపతి సత్యసంధునకు పెండ్లంట
మాతలపు మాపిలుపు మాంగళ్యతంతుకు
చేతోజాతమ్మీయ శీఘ్రముగ కదలిరండి

కమలాలయకు నా కల్యాణ రామునకు
రమణీయ వేదికను కమనీయముగ పెళ్లి
సుమనస్సు లమనస్సు లాశీస్సు లందించ
సమయమ్ము మించకనె సాగుదాం రారండి

పూవు పరిమళమువలె పూబోడి మనమిచ్చె
వేవెలుగు వెలుగులా కపిరథుడు హృత్తిచ్చె
భావి నెవ్వరునైన విడదీయ జాలరను
భావనము గలిగించు పాణిపీడనము గన

సీతకనుల నలుపూనెను రఘురాముడు
పూతమనమున ధర్మమూర్తి స్వరూపుడు
చేతమందు హరినామాత్మ చిత్తజుడు
పతితపావనుడు ప్రజాహృది హర్షణుడు

రుచిర రుచిర రఘునాథుని నెలవట
కాచిఘము కాయమది కనులకు విందట
ఈ చరాచరమునకిది బహుమానమట
చూచిన వారికి సుఖ సౌభాగ్యములట

రచన:: శంకర్ జీ డబ్బీకార్
ఊరు::ఇబ్రాహీంపట్నం
రంగారెడ్డి
చరవాణి::9160297956

----------

చట్టం సాహితీ లోకం 95814 19999

## యుద్ధం వద్దు శాంతే ముద్దు




యుద్ధం వద్దు శాంతే ముద్దు
భారతదేశ అలీన విధానం ముఖ్య సూత్రం
ప్రపంచం కు గ్రామం
అమెరికా ఇజ్రాయెల్ ఇరాన్ పై యుద్ధ ప్రభావం
ప్రపంచమంతా అతలాకుతలం
చమురు గ్యాస్
కొరతతో సతమతం
టిఫిన్ సెంటర్లు హోటళ్ళు మూసివేత
అమెరికా పెద్దన్న పాత్ర పోషిస్తాడనుకుంటే
ఆయుధాల విక్రయం కోసం
నియంతృత్వ నిరంకుశ ధోరణి
ఒంటెద్దు పోకడలతో
దాడులు దౌర్జన్యాలు
లాంటర్లు బాంబుల మోతలు
ప్రాణనష్టం ఆస్తి నష్టం కలిగిస్తూ రాక్షసానందం
నాటో కూటమి పై
విమర్శలు విరుచుకుపడడం
యుద్ధం వద్దు శాంతే ముద్దు అనే సరికి
పక్కవాడిపై నెపం వేయడం
తనకు ఏమి తెలియదని అమాయక మాటలతో అక్కసు
యుద్ధాన్ని ఆపుదాం !
శాంతిని పెంపొదిద్దాం ! !
యుద్ధం తర్వాత మిగిలేది శూన్యం !!!
కలిసి ఉంటే కలదు సుఖం!!!!

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
సైదాబాద్,
హైదరాబాద్

చట్టం సాహితీ లోకం 95814 19999

## సీతారాములు కళ్యాణ మహోత్సవం




సీతారాములు కళ్యాణం
చూసినవారికి చూడముచ్చట
నోసిన వారికి నోములు పంట
దివిలో నిర్ణయమట
భువి లో పరిణయమట
వినిన వారికి వీనులవిందట

వరుడు

సకల గుణాబిరాముడు
అందాల అభినవ రాముడు
పుణ్య పురుషోత్తముడు
కౌసల్యా దశరధుని తనయుడు
ధర్మ పరాయణుడు

శ్రీ రామచంద్రుడు కి

వధువు

రూపవతి,గుణవతి సౌందర్య జాన
సుగుణాల సౌజన్యశీలి మిథిలా నగరవాసి
జనకుని పుత్రిక

సీతా దేవిని ఇచ్చి
సుముహూర్తం

చైత్రమాసం శుక్లపక్ష నవమి
అభిజిత్ లగ్న శుభ ముహూర్తం
నాటి మధ్యాహ్న 1 గంటకు

వేదిక

మిథిలా నగర ప్రాంగణం
ఆకాశమంత పందిరి వేసి భూలోక మంతా
విస్తరించి
వైభవోపేతంగా జరుగు కళ్యాణం చూడడానికి
బ్రహ్మాదిదేవతలు తరలి వచ్చే
దివ్యాశ్శీశులు అందించే
సీతారాములు కళ్యాణం చూద్దాం రారండి
కమనీయం,కడురమణీయం
సీతారామ కళ్యాణం చూసి తరించండి
దీవెనలు పొందండి

విందు

వివాహ భోజనాలు కమ్మనైన వంటకాలు
ఇంపైన ఘుమఘుమలు కడుపారా భోజనం చేసి
మనసారా దీవెనలు పొంది మనమున
గుర్తెరిగి మసలుకొండి..

ఓం మంగళమ్... మహత్..

ఇట్లు,
శ్రీ రామదాసు వేనాప
వేంకట నారాయణ పరిమి .
స్కూల్ అసిస్టెంట్ తెలుగు .
జి.ప.ఉ.పా.గుడిబండ .
కోదాడ 98484 32533.

చట్టం సాహితీ లోకం 95814 19999

## విత్తనం :



కల్పవృక్ష సమము విత్తనం -అక్షరం

మంచి పంటకు కావాలి మంచివిత్తనం
మనసునఆలోచనలే మనసుకు విత్తనం
సమాజహితవుకుకావాలిమంచిచిత్తం
విత్తనంలేని పంటనిష్ఫలం,
చిత్తంలేనిసమాజం నిరర్థకం

మానసిక బలమే సర్వ కార్యమునకు మందు
మందిని దరిచేర్చునది,మదిని పోగొట్టునదీ విత్తమే
ఆహార సంపదకు సర్వసృష్టికి మూలం విత్తనం ప్రకృతివర్ధిని విత్తనం
చెప్పుడు మాటలు చెవికి విత్తనం

మంచి మాటలు మనసునమంచికి విత్తనం
చెడు మాటలు మనసును తుంచును
ఆనాటినుండి సాహితీ జగతిలోఅక్షరాలే విత్తనాలు
సమాజహితముకై కవి కర్షకుడయి చేయాలిపంటలు

ఆలోచనలే విత్తనాలై సాహితీ
వనమునసాగుగుచున్నవి
కర్షక రాజులెందరో గగనతారలై వెలుగు చున్నది
మంచి ఆలోచనల సాహితీ విత్తనం పెరుగు తున్నది
ఎందరికో ఆదర్శవంతమైపారిజాతం వనమైనది
మరెందరికో కల్పవృక్షసమమై కోరికలు తీర్చు చున్నది

డాక్టర్ కవికోకిల కొరారి వెంకటరత్నం.
వి కోట. చిత్తూరు జిల్లా.
9000169823.

చట్టం సాహితీ లోకం 95814 19999

## సీతారామ కళ్యాణం



ముగ్గురమ్మల ముద్దుల పుత్రుడు
పితృ వాక్య పరిపాలకుడు
ధనుర్విద్యలో అజేయుడు
గురువుల మాటను తు.చ తప్పనివాడు
విశ్వామిత్రుని వెంట నడిచిన వాడు
రాక్షస మూకలను మట్టుబెట్టిన వాడు
జనక మహారాజు ప్రకటించిన స్వయంవరంనకు వెళ్లి అవలీలగా విల్లు విరిచినవాడు
సీతమ్మ చేతిలోని పూలదండను మెడలో వేయించుకున్నవాడు
జానకి క్రీగంట చూపులకు ముగ్ధుడైన వాడు
అంగరంగ వైభవంగా జరిపించారు
సీతారాముల కళ్యాణం ఆనాడు
శ్రీరాముడు సీతమ్మ కలలు కన్న అందాల రేడు
శ్రీరామ నవమిని జరుపుకుంటాము చైత్ర శుక్ల నవమి నాడు
రాముడు సీతా లక్ష్మణులతో వనవాస జీవితం భద్రాచలంలో గడిపాడు
ప్రతి సంవత్సరం సీతారామ కళ్యాణం భద్రాచలంలో జరిపించుకుంటాడు
అందరికీ ఆదర్శం సీతారాముల కళ్యాణం
ఎప్పుడో త్రేతాయుగంలో జరిగిన వృత్తాంతం
ఎన్ని యుగాలైనా తరగదు సీతారాముల మీద ప్రేమానుబంధం
నీతిగా బతకమని చెబుతుంది రామాయణం
అందులో నిండి ఉంది ప్రేమతత్వం
శ్రీరాముడు లాంటి భర్త సీతమ్మ లాంటి భార్య జగతికి ఆదర్శం
లక్ష్మణుడు లాంటి తమ్ముడు
హనుమంతుడు లాంటి విధేయుడు
ఉండాలన్నది దీని సారాంశం
విభీషణుడు తోడితే మైత్రి బంధం
రాక్షస రాజు రావణుడు కోరి తెచ్చుకున్న వినాశనం
సాధ్వీమణి సీతమ్మను చెరపట్టి చేసుకున్నాడు జీవితం అంతం
ఎన్ని యుగాలు గడిచినా రామాయణం నిత్య నూతనం
ఇది మానవుల పాలిట కల్పవృక్షం

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

## జీవనశైలి



మారిన జీవనశైలితో
పెను ప్రమాదం పొంచి ఉంది
మనిషి కాలూ చేయి ఆగదు
మూతి వంకర్లు పోతుంది
నోటి మాట పడిపోతుంది
మన కంటికి కనిపించని దెబ్బకి
ఒళ్ళంతా చచ్చుబడి పోతుంది
మనిషి యొక్క మెదడులో
మొదలయ్యే దురవ్యవస్థకు
పక్షపాతం మొదలై అంగవికలురుగా
మిగిలిపోతున్నారు జాగ్రత్త!
వయసుకు వచ్చిన చెట్టంత
మనుషులను నిలువునా
నిర్వీర్యం చేసే జబ్బు పక్షపాతం.

పక్కింటిలోనో ఎదురింటి లోనో
ఉన్నట్టు మనకు తెలిసినది
మన ఇంటి గడప తొక్కడానికి
ఎంతో కాలం పట్టదు కదా!
పక్షపాతం నుండి మనిషి
బయటపడాలంటే ఏమిచేయాలి?
అనే ప్రశ్న ఇప్పుడు మొదలైంది
దీనికోసం ముందుగా పక్షపాతం
అంటే ఏమిటో తెలుసుకొని
అవగాహన పెంచుకోవాలి
అది మన చెంతకు చేరకుకుండా
ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

# ఎల్‌బి స్టేడియంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు

## ఏర్పాట్లను పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



**హైదరాబాద్,మార్చి** 27 : ఎల్బీ స్టేడియంలో ప్రారంభం కాబోతున్న శాసనసభ్యుల క్రీడోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. 28 నుంచి ఎల్ బి స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ఏర్పాట్లను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని వర్గాల్లో క్రీడల పట్ల అవగాహన తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న శాసనసభ్యుల క్రీడోత్సవ పోటీలను ఘనంగా నిర్వహించబోతున్నామని, తద్వారా రాష్ట్రంలో క్రీడల పట్ల అవగాహన ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించ బోతున్నామని తెలిపారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్న ఈ క్రీడా పోటీలలో పార్టీల భేద భావాలు లేకుండా, అన్ని పక్షాల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు భాగస్వామ్యం కావడం సంతోషకరమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో టగ్ ఆఫ్ వార్, ఫుట్బాల్, క్రికెట్ , అ÷-లథెటిక్స్, కబడ్డీ,వాలీబాల్ బాడ్మింటన్,టేబుల్ టెన్నిస్, తోపాటు కొన్ని రిక్రియేషనల్ క్రీడా పోటీలు నిర్వహించబోతున్నయని తెలిపారు. ఈ పోటీలు వీక్షించడానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పించబోతున్నామని, అందరికీ అవసరమైన సౌకర్యాలను సమకూర్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

